సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శనివారం | పేజీలు : 8 | 19 మే 2024

# ఇక టీఎస్ నుంచి టీజీ కు మార్పు

- 26వ తేదీ వరకు అన్ని శాఖల అధికారులు టీఎస్ నుంచి టీజీగా మార్చి నివేదికలు ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే18):తెలంగాణ సంక్షిప్త పదాన్ని టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ..... జిఓలు,నోటిఫికేషన్లు, నివేదికలు, లెటర్ హెడ్ లలో టిజిగా ఉండాలని, ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఆటనామస్ విభాగాలన్ని దీనిని పాటించాలని ఆదేశించారు. తెలంగాణ ఇప్పటివరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే పరిమితమైన టిజి నిబంధన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని అధికారిక వ్యవహారాలకు వర్తింపజేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, తక్షణమే ఇది అమల్లోకి వచ్చిందని ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాల మేరకు ఇకపైన మిగతా 3లో



జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.

# గ్రూప్ 1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- వీసీలో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ అదనపు కలెక్టర్



వీసీలో మాట్లాడుతున్న టిఎస్‌పిఎస్ చైర్మెన్ మహేందర్ రెడ్డి.




కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్,అదనపు కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,18): జూన్ 9న నిర్వహిస్తున్న గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ లను, సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 9న నిర్వహించు గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు.

# ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జానే....

- చెరువులను, దేవాదాయ భూములనూ వదలడం లేదు....ఎద్దు నాగేష్ యాదవ్
- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవు....తూముకుంట కమిషనర్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే,18): ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ పేరుతో సొమ్ము చేసుకుంటున్నారని, చెరువులను, కుంటలను, ప్రభుత్వ భూములను కూడా వదలటం లేదనీ, తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో రెండు ఎకరాలకు అనుమతులు తీసుకొని దానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కూడా ఆక్రమించి విక్రయిస్తున్నారని తుంకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ ఆరోపిస్తున్నారు. శనివారం ఆయన ఈ మేరకు విలేఖరులతో మాట్లాడుతూ..

తుంకుంట మున్సిపాలిటీ పరిధిలో పెద్ద చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో సర్వే నెంబర్: 320, 322, 324 లో దాదాపు రెండు ఎకరాల స్థలం ఉందని, దీనిని, నోముల కృష్ణారెడ్డి, నోముల మధుసూదన్ రెడ్డిలు ఆక్రమించుకుని, ప్లాట్లు చేసి పాత లేఔట్ పేరిట అమాయక ప్రజలకు విక్రయిస్తున్నా రన్నారు. అలాగే, తుంకుంట పరిధిలోని సర్వే నెంబర్ :325 లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సైతం వదలకుండా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై, మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామని, దీనిపై అధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని చెరువు భూములు, దేవాదాయ భూములను కాపాడాలని ఆయన కోరారు.

**చట్టపరంగా చర్యలు తీసుకుంటాం... మునిసిపల్ కమీషనర్ :**

తూముకుంట పెద్ద చెరువుకు ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేశామని, ఇందులో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎఫ్.టి.ఎల్ గుర్తించి, హద్దు రాళ్ళు కూడా ఏర్పాటు చేశామని తూంకుంట మునిసిపల్ కమిషనర్ అన్నారు. ఎఫ్.టి.ఎల్ నుంచి 30 మీటర్లు దూరంలో ఎలాంటి నిర్మాణాలు చేసిన, వాటిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో ఎలాంటి రిజిస్ట్రేషన్స్ చేయకుండా సబ్ రిజిస్టర్‌తో కూడా మాట్లాడుతామన్నారు. పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత మన అందరిదని, చెరువు చుట్టుపక్కల ఎఫ్.టి.ఎల్ తర్వాత 30 మీటర్లు దూరంలో నిర్మాణాలు చేపట్టి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అవి ఎఫ్.టి.ఎల్ లో లేవని చెబుతున్నా, చుట్టు పక్కల ఉన్న వారు ఆ స్థలాల విషయంలో సంబంధిత అధికారులను తెలుసుకున్న తర్వాతనే కొనుక్కోవాలని సూచించారు. తక్కువ ధరకు వస్తుందని, అధికారులకు తెలియకుండా కొనుగోలు చేసి మోసపోకూడదని కమీషనర్ హెచ్చరించారు.




మున్సిపల్ కమిషనర్ ఆర్. వెంకట్ గోపాల్





# శ్రీ వాసవి మాత జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ శ్రీ పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయంలో ఆర్యవైశ్య కుల దేవత అయిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించే కుంకుమ పూజ, అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ప్రగతి నగర్ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ చాలా సుధీర్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు కృాఎష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రాజేందర్, వీరమల్లి జనార్ధన్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మురళి, కల్చరల్ సెక్రెటరీ అల్లాడి మహేష్, 22 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకర్ గుప్తా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా మేము సైతం మీకోసం ఫౌండేషన్





కొంపల్లి మేజర్ న్యూస్ : ఆర్థిక సాయంతో పాటు నిత్యావసరకులు అందించి, వారి కుటుంబానికి అండగా మేమున్నామని భరోసా కల్పిస్తూ, మేము సైతం మీ కోసం ఫౌండేషన్ తన మానవతా దృాఎక్పథాన్ని చాటుకుంటుంది. సూరారం కాలనీకి చెందిన రాజేందర్ అనే వ్యక్తి కొన్ని నెలల క్రితం బ్రెయిన్ స్టోక్ రావడంతో మూడు సంవత్సరాలు మంచానికే పరిమితం అని డాక్టర్లు చెప్పగా.. ఇన్ని రోజులు రాజేందర్ పనిచేస్తేనే ఇల్లు గడిచేది. ఈరోజు అతను మంచానికే పరిమితం అయ్యేసరికి కుటుంబంలో చాలా సమస్యలు ఏర్పడ్డాయి. ఇల్లు గడవటం కూడా చాలా కష్టంగా ఉంది. రాజేందర్ కుటుంబ సభ్యులు శనివారం మేము సైతం మీకోసం ఫౌండేషన్ నీ సంప్రదించగా ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ ఫౌండేషన్ సభ్యులు, లిల్లీ సింగ్, స్రవంతి ట్రాఫిక్ పోలీస్, హలిగే నర్సింగ్, కలిసి రాజేందర్ కుటుంబానికి మూడు నెలలకి సరిపడా ప్రతి ఒక్క సరుకులు, కూరగాయలు, పండ్లు అందజేశారు. అలాగే మెడిసిన్ కు అయ్యే ఖర్చు కూడా కొంతవరకు మేము సైతం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన శివకుమార్ యాదవ్ భరిస్తానని కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. దీంతో పలువురు కాలనీలో మేము సైతం ఫౌండేషన్ ని అభినందించడం జరిగింది.

# గర్భాశయ కణుతులను తొలగించాల్సిన అవసరం ఉందా?

**● గర్భాశయ్ కణుతులతో జాగ్రత్తగా ఉండాలి ● స్త్రీకి ఆరోగ్యమే మూలధనం**

**● అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ - కన్సల్టెంట్ ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్ట్, ల్యాప్ సర్జన్ డాక్టర్ హారిక బోనం**



హైదరాబాద్, మేజర్న్యూస్ :గర్భాశయం కండరాల కణాలలో పెరిగే క్యాన్సర్ కాని కణుతులను ఫైబ్రాయిడ్లు అంటారు. ఇవి గర్భాశయం, గర్భాశయం చుట్టూ అభివృాఎద్ధి చెందుతాయి. కండరాలు, పీచు కణజాలంతో తయారవుతాయి. వీటిని గర్భాశయ మయోమాస్ లేదా లియోమియోమాస్ అని పిలుస్తారు. 60 నుంచి 70 శాతం స్త్రీలలో తమ జీవితకాలంలో లేదా 50 ఏళ్ల వయస్సులో ఈ ఫైబ్రాయిడ్లు డెవలప్ అవుతాయి. అయితే,సగం మందికి ఎటువంటి లక్షణాలు ఉండవు. మన దేశంలో గర్భాశయాన్ని తొలగించడానికి ఉన్న ప్రధాన కారణాలలో గర్భాశయ ఫైబ్రాయిడ్ కూడా ఒకటి. ఫైబ్రాయిడ్ పరిమాణం ఎంఎంఎస్ నుంచి 20 నుంచి 30 సెంటీమీటర్ వరకు ఉండవచ్చు. అవి గర్భం లైనింగ్లో, గోడ లోపల, గర్భం బయటి పొరలో లేదా విశాలమైన స్నాయువులో ఉంటాయి. పరిమాణం, స్థానం, పెరుగుదల వేగాన్ని బట్టి అనేక లక్షణాలతో ఉంటాయి.

**ఇవి లక్షణాలు ..** పీరియడ్స్ సమయంలో ఎక్కువగా రక్తస్రవం పీరియడ్స్ సమయంలో లేదా పీరియడ్స్ మధ్యలో కడుపు నొప్పి నడుము నొప్పి తరచూ మూత్ర విసర్జన మల విసర్జనలో ఇబ్బంది. సెక్స్ సమయంలో నొప్పి లేదా అసౌకర్యం క్రమరహిత ఋతు రక్తస్రవం అరుదైన సందర్భాల్లో గర్భం ధరించడంలోనూ ఇబ్బందిని కలిగిస్తుంది. ఫైబ్రాయిడ్లు ఎందుకు అభివృాఎద్ధి చెందుతాయి?కచ్చితమైన కారణం తెలియదు. కానీ అవి అండాశయాల ద్వారా ఉత్పత్తి చేయబడిన స్త్రీ పునరుత్పత్తి హార్మోన్ అయిన ఈస్ట్రోజెన్ అనే హార్మోన్తో ముడిపడి ఉంటాయి. 16 నుంచి 50 సంవత్సరాల పునరుత్పత్తి వయస్సులో ఈస్ట్రోజెన్ స్థాయిలు అత్యధికంగా ఉంటాయి. ఫైబ్రాయిడ్లు కూడా ఉంటాయి. మెనోపాజ్ తర్వాత ఈస్ట్రోజెన్ స్థాయిలు తక్కువగా ఉన్నప్పుడు అవి తగ్గిపోతాయి. అధిక బరువు / ఊబకాయం ఉన్నవారిలో తరచూ సంభవిస్తాయని కూడా భావించబడుతుంది. ఎందుకంటే, అధిక బరువు శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయిని పెంచుతుంది. ఆఫ్రికన్ కరేబియన్ మూలానికి చెందిన మహిళల్లో ఫైబ్రాయిడ్లు తరచూ అభివృాఎద్ధి చెందుతాయని భావిస్తున్నారు. జన్యుపరమైన కారణం కూడా ఉందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. **ఎవరికి చికిత్స అవసరం?** ఏవైనా లక్షణాలు లేకపోతే పర్వాలేదు. రోజువారీ కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేయని చిన్న చిన్న లక్షణాలు ఉంటే చికిత్స అవసరం లేదు. మెనోపాజ్ తర్వాత ఫైబ్రాయిడ్లు తరచూ తగ్గిపోతాయి. లక్షణాలు క్రమంగా అదృాఎశ్యమవుతాయి. ఫైబ్రాయిడ్లకు చికిత్స, ఎంపికలు ఏమిటి? చికిత్స అనేది వయస్సు మీద ఆధారపడి ఉంటుంది. లక్షణాలు, తీవ్రత, ఫైబ్రాయిడ్ల స్థానం, సంఖ్య, పరిమాణం, సంతానోత్పత్తి ఆందోళనలు, గతంలో చికిత్సలు, రోగి ప్రతిస్పందన వీటన్నిటిపైన ఆధారపడి ఉంటుంది. ఒకటో లైన్ వైద్యం : ఇది హార్మోనులు లేదా హార్మోన్లు కాకపోవచ్చు. ఇది రక్తస్రవం తగ్గిస్తుంది/ ఫైబ్రాయిడ్లను తగ్గిస్తుంది. ఇది విఫలమైతే తదుపరి నాన్-సర్జికల్, సర్జికల్ ఎంపిక చేసుకోవాలి. నాన్-సర్జికల్ ఎంపికలో మిరెనా, యుటెరైన్ ఆర్టరీ ఎంబోలైజేషన్, ఎంఆర్ఐ గైడెడ్ ప్రొసీజర్స్ ఉన్నాయి. మిరెనా - ఒక చిన్న టీ ఆకారపు ప్లాస్టిక్ పరికరం. ఇది గర్భాశయం లోపల ప్రొజెస్టెరాన్ హార్మోన్ను నెమ్మదిగా విడుదల చేస్తుంది. ఇది క్రమంగా ఫైబ్రాయిడ్ పరిమాణాన్ని తగ్గిస్తుంది. రోగకి ఉపశమనాన్ని ఇస్తుంది. మిరెనా కూడా ఒక గర్భనిరోధక పద్ధతిగా వ్యవహరించే ప్రయోజనాన్ని కలిగి ఉంది. సైడ్ ఎఫెక్ట్స సక్రమంగా రక్తస్రవం, మచ్చలు, 1/3 వంతు వరకు స్పందించకపోవచ్చు. శస్త్రచికిత్స అవసరం కావచ్చు. యుటెరైన్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (యూఏఈ) అనేది శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం, పెద్ద ఫైబ్రాయిడ్లు ఉన్న మహిళలకు సిఫార్సు చేయవచ్చు. ఇది స్థానిక అనస్థీషియా కింద చేసే ప్రక్రియ. దీనిలో ఫైబ్రాయిడ్లను సరఫరా చేసే రక్తనాళాలు జెల్/ఫోమ్తో నిరోధించబడి కణాల వంటి వాటిని కుంచించుకుపోతాయి.

# మ్యూజింగ్స్



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : జీవజలం చలం సాహిత్య సభ రవీంద్ర భారతిలో నాలెశ్వరం శంకరం ఆధ్వర్యంలో జరిగింది. చలం మ్యూజింగ్స్ పై సదస్సు జరిగింది. డాక్టర్. కాత్యాని విద్మహే డాక్టర్. సీ. మృాఎణాలిని ప్రసంగించారు. 1937- 56 మధ్య వచ్చిన మ్యూజింగ్స్ వచ్చాయని నాళేశ్వరం పేర్కొన్నారుకమ్యూనిజం మూస లో నుండే ప్రపంచాన్నించూడటం ఓ బలహీనత అని చలం పేర్కొన్నారని శంకరం అన్నారు. తనను తాను ఆవిష్కరించుకోవడం మ్యూజింగ్స్ అని పేర్కొన్నారు. శ్రీ శ్రీ /విశ్వనాధ లాగా తాను గొప్పవాడని చలం చెప్పుకోలేదని అన్నారు. ఈ లోకం తనకు ఏమి ఇచ్చిందో దానిని అంగీకరించిన రచయిత అని పేర్కొన్నారు. మానవుడి లోని స్వర్గాన్ని మానవుడికి తెలిపే ప్రవక్త రావాలని చలం ఆశించారని అన్నారు. గొప్ప ప్రేమ ఉన్నప్పుడు స్వేచ్ఛ అవసరం లేదని చలం పేర్కొన్నారని తెలిపారు. నియమాలు లోపల ఉండాలి కాని బైట నుండి ఉండొద్దని చలం భావించారని అన్నారు.

## పెన్ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈనెల 25, 26 తేదీలలో జరగబోయే పెన్ మహోత్సవం పోస్టర్ రిలీజ్ ను శనివారం కూకట్ పల్లి లోని మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి, బిసి సంక్షేమ సంఘం బిసి జర్నలిస్టు ఫోరం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృాఎష్ణ కార్యాలయంలో, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆకుల వీర స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెన్ మహోత్సవం కార్యవర్గ సభ్యులు మహేష్, రమేష్, నక్క రాంప్రసాద్, సీనియర్ పాత్రికేయులు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగత్రయి నీరజ్ జ్యువలరీలో వీనస్ - ద గాడెస్ ఆఫ్ ఎమరాల్డ్ పేరుతో ప్రత్యేక కలెక్షన్

**ఆభరణాలు అందాన్ని మరింత పెంచుతాయి : ప్రముఖ సినీ నటి రాశీ ఖన్నా,**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మగువల అందాన్ని ఆభరణాలు రెట్టింపు చేస్తాయని ప్రముఖ సినీనటి రాశి ఖన్నా అన్నారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 2 లోని లుంబిని జ్యువెల్ మాల్ లో ఉన్న మంగత్రయి నీరజ్ ఆధ్వర్యంలో శనివారం వీనస్ - ద గాడెస్ ఆఫ్ ఎమరాల్డ్ పేరుతో ప్రత్యేక కలెక్షన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన రాశి ఖన్నా అక్కడ ఏర్పాటు చేసిన పలు ఆభరణాలను ధరించి సందడి చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మన సంప్రదాయాలకు ఆధునికత ను మేళవిస్తూ ఇక్కడ రూపొందించిన ఆభరణాలు తనకింతగానో నచ్చాయన్నారు. ప్రతి మగువ ఆభరణాలను ధరించడానికి ఇష్టపడుతుందని అలాగే తనకు కూడా ఆభరణాలు ధరించడం ఇష్టమేనని అన్నారు. అయితే సందర్భాను సారంగా తన అలంకరణ ఉంటుందన్నారు. డిజైనర్ నయన్ గుప్తా రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేక రీతిని కలిగి ఉన్నాయని అన్నారు. మగువల, యువత మనసును ఇవి ఖచ్చితంగా దోచుకుంటాయన్నారు. నయన్ గుప్తా మాట్లాడుతూ..మగువల ఆలోచనలను ప్రతిబింబించేలా ఈ ఆభరణాలను రూపొందించి నట్లు తెలిపారు. ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పలువురు మోడల్స్ నగలను ధరించి హొయలు పోయారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది

**● అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ● బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భూమొళ్ల కృష్ణయ్య, మొహమ్మద్ సమాద్ మీయా**

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే18)ఃకాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, తెలంగాణ రైతుల ఉసురు తగులుతుందని, తెలంగాణ ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్, పార్టీ సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమొళ్ల కృష్ణయ్య,తెలంగాణ ఉద్యమ నాయకుడు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మొహమ్మద్ సమాద్ మీయాలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ శ్రీకారం రోజే, డిసెంబర్ 9న రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, అన్ని రకాల వడ్లకు, గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించి, నేడు మాట మార్చిందని, వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని వారు విమర్శించారు. అకాల వర్షాలకు రైతులు పండించిన వడ్లు తడిసిపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వానకాలం సమీపిస్తుండడంతో రైతులు తమ పొలాలను సిద్ధం చేసుకుని, ఎరువులు విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పటివరకు రైతులకు రైతుబంధు వేయలేదని, రైతులకు కల్తీ విత్తనాలు అమ్మకుండా, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాలకు మామిడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని, మామిడి రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా, నల్ల చట్టాలు తేవడం, కనీస మద్దతు ధర ప్రకటించకపోవడం, ఆందోళన చేసిన రైతులపై కేసులు పెట్టి, దాడులు చేసి, జైలుకు పంపిన రైతు వ్యతిరేక ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు, రైతుల పాలిట శాపాలుగా మారాయని,దొందు దొందేనని వారు అన్నారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్, కేసిఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు ఎకరాకు సంవత్సరానికి పదివేల చొప్పున రైతుబంధు, ఐదు లక్షల ప్రమాదవశాత్తు చనిపోతే రైతు బీమా పథకం, రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్లతోని అనేక ప్రాజెక్టులు నిర్మించిన ,కోట్లాది ఎకరాలకు కాలువల ద్వారా నీరు అందించిన, లక్షలాది టన్నుల ధాన్యం ఉత్పత్తికి తోడ్పాటు నందించిన, ఘనత బిఆర్ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన పంటలను దాచుకోవడం కోసం, వందలాది గోడౌన్లు ,నిర్మించిన చరిత్ర , రైతులకు అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన చరిత్ర, రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్తు అందించిన చరిత్ర, టిఆర్ఎస్ పార్టీకి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో, కెసిఆర్ గారి నాయకత్వంలో, రైతులు ఆత్మహత్యలు లేని, స్వర్ణ యుగాన్ని చూశారని కొనియాడారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వాలు రైతుల అవసరపోసుకోకుండా రైతులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో బి ఆర్ ఎస్ పార్టీ వారికి అండగా ఉండి, పోరాటాలకు సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు.

## బాచుపల్లి ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే టీఆర్ఆర్ ఆదేశాలతో బోరు వేసి నీటి సమస్య తీర్చిన అధికారులు



బోరు బండికి పూజ చేస్తున్న గ్రామస్థులు.

దోమ,మేజర్‌న్యూస్(మే18)ఃమండల పరిధిలోని బాచుపల్లి ఎస్సీకాలనీలో నీటి సమస్య ఉందని గ్రామస్థులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కాలనీలో బోరు వేసి నీటి సమస్య తీర్చాలని ఆదేశించారు. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కాలనీలో అధికారులు బోరు వేయించారు. 60 ఫీట్లల్లోనే రెండు ఇంచులు నీళ్లు రావడం వలన గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంతయ్య, మాజీ సర్పంచ్ పద్మ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వి. మల్లారెడ్డి, కృష్ణయ్య, టి.వెంకటయ్య,ఆర్ రాజు,ఏ.చంద్రమ్మ,పి.బసప్ప, పి.కిష్టయ్య, డి.నర్సింలు, మిట్టా నాయక్,ఏ.యాదయ్య,పంతులు చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**● మృతి చెందిన ఎద్దు విలువ రూ.40వేలు ఉంటుందన్న రైతు ● ప్రభుత్వమే తనను ఆదుకోవాలని వేడుకోలు**

యాలాల, మేజర్ న్యూస్(మే 18 )ఃవిద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలం పరిధిలోని పగిడిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పగిడిపల్లి గ్రామానికి చెందిన రైతు నడిమింటి రాములుకు చెందిన ఎద్దు వరి పొలం దగ్గర రాత్రి కురిసిన భారీ వర్షానికి మేత మేస్తూ ప్రమాదవశత్తు ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగలడంతో విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ రూ. 40వేలు ఉంటుందని బాధిత రైతు రాములు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ కు సరైన కంచె లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని కావున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతుకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎద్దు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు

**తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే,18): పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి శ్రమించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్ మహాశయులకు తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన ఎన్నికల ఉద్దేశించి మాట్లాడుతూ...

ముఖ్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం నిర్విరామంగా పని చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లకు, రాష్ట్ర వ్యాప్తంగా 17 ఎంపీ స్థానాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎంతగానో శ్రమించిన కార్యకర్తల సేవలు వెలకట్టలేమన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రత్యక్షంగా ప్రజలతో సంబంధం కలిగి ఉండి, అంకితభావంతో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పడిన కష్టం, తపన నాతో పాటు పార్టీ పెద్దలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

## పరిగి మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**పరిగి ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి**



పరిగి, మేజర్ న్యూస్ (మే 18)ఃపరిగి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఈ మార్కెట్ యార్డును ఆయన పరిశీలించారు. పరిశీలించి చిరు వ్యాపారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతులు ఇబ్బందులు పడకుండా మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అభివృద్ధి పరుస్తామన్నారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



# ఇక టీఎస్ నుంచి టీజీ కు మార్పు

మొదటిపేజీ తరువాయి...

'టీఎస్' అబ్రివేషన్ స్థానంలో అధికారికంగా 'టీజీ' అని మార్చుకునేలా మే 30 వ తేదీన డెడ్ లైన్‌గా ఉందని , రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటికి ఇది వర్తిస్తుందన్నారు. వెబ్‌సైట్ల తో పాటు అన్ని రకాల ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్లు, రిపోర్టుల్లో ఇకపైన 'టీజీ' పదాన్నే (అబ్రివేషన్) వినియోగించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 'టీజీ' అనే అబ్రివేషన్‌ను అధికారికంగా గుర్తించడంతో ఈ మార్పును అన్ని విభాగాలూ అమల్లోకి తెచ్చేలా ఆయా డిపార్టెమెంట్ల కార్యదర్శులు, హెచ్ఓడీలు పర్యవేక్షించాలని సీఎస్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు. 'టీజీ' అనే అబ్రివేషన్‌ను ఇకపైన అధికారికంగా వినియోగించాలని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి కలిగిన (అటానమస్) సంస్థలు ఈ మార్పును కార్యాచరణలో పెట్టాలని అధికారులు వాడే లెటర్ హెడ్స్, రిపోర్టులు, నోటిఫికేషన్ లు, నేమ్ బోర్డులు, వెబ్‌సైట్‌లు, ఇతర అన్ని రకాల వినియోగంలో ఈ మార్పును చేపట్టాలని స్పష్టం చేశారన్నారు. దీంతో ఇప్పటివరకూ టీఎస్పీఎస్సీ (తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్), టీఎస్ఆర్టీసీ (తెలంగాణ స్టేట్ ఆర్టీసీ) తదితర పేర్లతో కొనసాగుతున్న సంస్థలు ఇకపైన టీజీపీఎస్సీ, టీజీఆర్టీసీ అని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ వివిధ శాఖలు, విభాగాల మధ్య జరిగే అంతర్గత కరస్పాండెన్స్ (ప్రత్యుత్తరాలు)తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారంలోనూ 'టీజీ' అనే అబ్రివేషన్‌నే వినియోగించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు, విభాగాలు ఈ మార్పులు చేపట్టిన అంశంపై ఆయా శాఖల కార్యదర్శులు ఈ నెల 30 వ తేదీ లోగా సాధారణ పరిపాలన శాఖ జాయింట్ సెక్రటరీ (కోఆర్డినేషన్)కు రాతపూర్వకంగా (యాక్షన్ టేకెన్ రిపోర్టు) తెలియజేయాలని సీఎస్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారని, ఈ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో టిఎస్ కు బదులు టిజిగా మే 26వ తేదీ లోగా నివేదికలు సమర్పించాలని శాఖల అధికారులను ఆదేశించారు.

## పరిగిలో ఘనంగా వాసవి మాత జయంతి

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**



వాసవి మాత ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు.

పరిగి,మేజర్‌న్యూస్ (మే 18)ఃవాసవి మాత జయంతి కార్యక్రమాన్ని పరిధిలో ఘనంగా నిర్వహించారు. పరిగి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలిశెట్టి మధుసూదన్ గుప్తా మరియు మహిళా సంఘం అధ్యక్షురాలు పోలిశెట్టి సువర్ణ ఆధ్వర్యంలో పరిగిలో శ్రీ వాసవి మాత జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . ఇందులో భాగంగా ఉదయం 9 గంటలకు అమ్మవారి అభిషేకము 10 గంటలకు అమ్మవారి జీవిత చరిత్ర పారాయణము లలితా సహస్రనామము 11 గంటలకు కుంకుమార్చన 12 గంటలకు అమ్మవారికి ఓడిబియ్యము తర్వాత మహా హారతితో కార్యక్రమము ముగించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఆర్యవైశ్యం సంఘ ప్రధాన కార్యదర్శి వేముల కిరణ్, కోశాధికారి చెన్నారం మల్లేశం, ఉపాధ్యక్షులు ఆకార వెంకటేశం, ముక్కు వేణు, మెతుకు విజయ్, సహాయ కార్యదర్శులు ఆదిశం కర్, దామోదర్, నరసింహ రాజు, దోమ శ్రీకాంత్, ఆలూరి రఘు, కోటపల్లి హర్షవర్ధన్, కందూరి విశ్వనాథం, మరియు మహిళా కార్యవర్గ ప్రధాన కార్యదర్శి బుద్ధులు రాజమణి కోశాధికారి వేముల సంగీత, ఉపాధ్యక్షులు మెతుకు లావణ్య, సహాయ కార్యదర్శి ఆకారపు స్వాతి , చెరుకుపల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగ తగిలి మేక మృతి

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (మే 18)ఃట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ తగిలి మేక మృతి చెందిన సంఘటన బషీరాబాద్ మండల పరిధిలోని బొజ్యా నాయక్ తండా లో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తుల్జా నాయక్ తన మేకలను శనివారం సాయంత్రం అడవి నుండీ గ్రామానికి వస్తుండగా అందులోని ఒక మేక ఎలాంటి రక్షణ కంచెలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగ తగిలి మృతి చెందింది. విద్యుత్ అధికారులు స్పందించి తమకు జరిగిన నష్టం వేరే వాళ్లకు జరగకుండా ఉండేలా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు రక్షణ కంచే ఏర్పాటు చేయాలని మేక యజమాని కోరారు.



# చరిత్రకెక్కని తొలి తెలంగాణ పోరాట యోధులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో అమరులైన వీరుల, జైలు పాలైన యోధుల, అంగవైకల్యం పొందిన సమరుల త్యాగాలు చరిత్రకెక్కలేదు. ఆ త్యాగధనుల జీవితాలే తొలి తెలంగాణ ఉద్యమ చరిత్రకు ప్రాణం పోస్తాయని ఉద్యమకారుడు, హైకోర్ట్ న్యాయవాది ప్రొ. ననుమాస స్వామి అన్నారు. 2024 జూన్ 2 న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మరుగున పడిన యోధులను సమావేశ పరిచి వారి ఉద్యమ జీవితాలను గ్రంథస్తం చేస్తున్నానని ఆయన వివరించారు. తాను సేకరించిన పి.డి. చట్టం కింద, కోర్ట్ ల ద్వారా అరెస్టయిన 2100 మంది ఉద్యమకారుల సర్టిఫికె ట్లు సేకరించి ప్రభుత్వానికి అందజేశానన్నారు. అందులో జనగాం జిల్లాకు చెందిన ఆడెపు వెంకయ్య, అనుమల రామయ్య, బి. ఇన్నారెడ్డి, ఉపేందర్ రావులు 1968-69 లలో రెండేండ్లు జైలు పాలైన కారణంగా వారిని ఈ రోజు ఇంటర్వ్యూ చేశానన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఇలాంటి జైలు శిక్షలు అరుదైన సంఘటనలుగా కనిపిస్తాయన్నారు. అంతేగాదు వీరికి తెలంగాణ రాష్ట్రం అందించే ఉద్యమకారుల పెన్షనే కాకుండా కేంద్రం అందించే సైనిక సన్మాన్ పెన్షన్ కూడా వర్తిస్తుందన్నారు. అంతేగాదు తెలంగాణ తొలి ఉద్యమకారులు 82 మంది 2023 ఫిబ్రవరిలో హైకోర్ట్ ద్వారా పెన్షన్లు పొందడమేగాక ఇటీవల మరో 122 మంది తమ పెన్షన్స్ మంజూరి కోసం హైకోర్టును ఆశ్రయించారని ఆయన తెలిపారు. ఇది తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దానికంటే తొలి ఉద్యమ కారులు పెన్షన్స్ పొందడం గొప్ప చారిత్రక ప్రాధాన్యాన్ని సంతరించుకొనే విషమన్నారు ననుమాస స్వామి. 1969 తొలి పోరాటంలో వాగ్గేయకారులుగా పేరుగాంచిన ముచ్చర్ల సత్యనారాయణ, వై.ఎస్.రాజారామ్, ననుమాస స్వామి చరిత్రను నిక్షిప్తం చేశానన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ దశాబ్దికైనా ఇలాంటి ఉద్యమకారుల చరిత్రల్ని ప్రత్యేక రీల్ చేయాల్సిన అవసరముందని ననుమాస అన్నారు. ఈ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆడెపు వెంకయ్య, అనుమల రామయ్య, బి. ఇన్నారెడ్డి, ఉపేందర్ రావులతో పాటు తెలంగాణ పోరాట యోధుల సంఘం అధ్యక్షుడు ననుమాస స్వామి పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మార్పులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాచార, కమ్యూనికేషన్ రంగంలో మన దేశం అగ్రగామి గా ఉందని ఉమ్మడి ఎపి హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ అన్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ప్రపంచ టెలికాం దినోత్సవం సందర్భంగా టెలికాంలో 35 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించిన మాజీ ఉన్నతాధికారి జి. వెంకటేశ్వర్లును చంద్రకుమార్ సత్కరించి ప్రస్తుతం మనం డిజిటల్ యుగంలో ఉన్నామన్నారు. టెలికాంలో విప్లవాత్మక మార్పులు లేకుంటే జీవితం ఎలా ఉండేదో ఇప్పటి తరానికి ఊహించడం కూడా కష్టమే అన్నారు. టెలికాం వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భారత్‌లో రైతులు కూడా సమాచార పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం శుభ పరిణామం అంటూ ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆకృతి సుధాకర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ రంగంలో సాంకేతికత ఎంత పెరిగినా ప్రస్తుతం సైబర్ నేరాల సంఖ్య కూడా క్రమంగా పెరగడం ఆంధోళన కలిగించే అంశం అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లకు అతుక్కు పోవడం తగ్గించుకోవడానికి తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఎస్ కిరణ్, బిఎస్ఎన్ఎల్ మాజీ అధికారులు రమేష్‌బాబు, శరణ్యాచార్యులు, ఎన్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి మలబార్‌లో వెండి ఆభరణాల ప్రదర్శన

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి: మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో వెండి ఆభరణాల ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనను ముఖ్య అతిధులుగా మలబార్ గోల్డ్ డైమండ్స్ మేనేజెమెంట్ టీం మెంబెర్స్ సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రతి రూ 5000 /- వెండి ఆభరణాల కొనుగోలు పై పొందండి రూ.500 /- ప్రత్యేక తగ్గింవు వెండి వస్తువుల పై ప్రత్యేకమైన ఆఫర్లను ఉన్నాయని తెలిపారు. ఈ ప్రదర్శన కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ కూకట్ పల్లి షోరూంలో ఈ నెల 17 నుంచి 31 వరుకు నిర్వహించ బడుతుంది అని నిర్వాకులు తెలిపారు.మలబార్ గోల్డ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 న్యాయమైన వాగ్దానాల ను అందిస్తుంది అని అన్నారు. ఖచ్చిత మైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు ఆభర ణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ బంగారం మార్పి డిపై శూన్య తగ్గింవు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృ ఎవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు




నిర్వహించిన ఐజిఐ జిఐఎ ధృఎవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది అని అన్నారు. మలబార్ గ్రూప్ కి సంభందించిన మూల్యమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటాని సామజిక సంస్థాగత భాద్యత రూపంలో ఆరోగ్యం, ఉచిత విద్య, నిరుపేదలకు గృఎహ నిర్మాణం, మహిళా సాధికారత ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది అని చెప్పారు. మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆభరణాల విక్రయ వ్యాపారంలో ఒక ప్రత్యేకత ఏర్పరుచుకుంటూ ఇండియా, సింగపూర్, జీ.సి.సి దేశాలలో 350 షోరూంలతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని సంస్థ స్టోర్ హెడ్ శ్రీనివాస్ వివరించారు.

# ఈటల రాజేందర్ గెలుపు ఖాయం

## పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అల్లపూర్ డివిజన్ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపా. ధ్యక్షులు వులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ గెలువు కొర కు కష్టపడ్డా నాయకులు కార్యకర్తలు బూత్ ప్రెసిడెంట్లు మరియు బూత్ ఇంచా ర్జలతో కలిసి షామీర్పేటలోని ఈటెల నివాసంకి తరలి వెళ్లి ఈటెల భారీ మెజా ర్టీతో గెలుస్తున్న సందర్భంగా వారికి అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే వులిగోల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈటెల గెలువు ఎలాగో ఖాయమని వారి మెజారిటీయె ముఖ్యంగా పనిచేయడం జరిగిం దని వారికి రెండు లక్షల మెజారిటీతో గెలవబోతున్నారని జోష్యం చెప్పడం జరిగింది.

# దళిత, ఆదివాసీల కోసం పబ్లిక్ ప్రాక్యూర్మెంట్ పాలసీని అమలు చేయాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దళిత, ఆదివాసి పారిశ్రామికవేత్తల అభివృఎద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ పాలసీ అమలు చేయాలని కన్ఫాడరేషన్ ఆఫ్ ఇండియాన్ దళిత్ ఇండస్ట్రీ నేషనల్ ( సిఐడిఐ) ఛైర్మెన్ ఎర్రతోట రాజశేఖర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సి , ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీలు ఇవ్వకుండా చిన్న చూపు చూసిందని ఆయన ఆరోపించారు. శనివారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎం ఎస్ ఎం ఈ డి చట్టాన్ని గత ప్రభుత్వం ఉల్లంఘించి , దళిత ఆదివాసీ పారిశ్రామికవేత్తల అభివృఎద్ధిని అడ్డుకుందని ఆరోపించారు. తొమ్మిదేళ్లలో ఎం ఎస్ ఎం ఈ డి చట్టం ద్వారా దళిత పారిశ్రామికవేత్తలకు తెలంగాణ రాష్ట్రంలో 20 వేల కోట్ల నిధులు కేటాయించాల్సి ఉండగా... కేవలం 412 కోట్లు మాత్రమే కేటాయించి , తమకు తీవ్ర ద్రోహం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు దక్కాల్సిన నిధులు గత పాలకులు వారికి అనుకూలంగా ఉన్నవారికి కేటాయించారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగియగానే , గత 10 ఏళ్లుగా అన్యాయానికి గురైన దళిత , ఆదివాసీ పారిశ్రామికవేత్తలకు పబ్లిక్ ప్రోక్రూట్మెంట్ పాలసీ అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టి ప్రైడ్ పాలసీ కింద 2018 నవంబర్ నుండి బకాయి పడిన ఇన్సెంటివ్స్ వెంటనే విడుదల చేయాలని కోరారు. భూదాన్ పోచంపల్లి లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్న యోచనను స్వాగతిస్తున్నామన్నారు. 2024 -025 సంవత్సరం నుండే ఈ యూనివర్సిటీ ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో కన్ఫాడరేషన్ ఆఫ్ ఇండియాన్ దళిత్ ఇండస్ట్రీ ప్రతినిధులు ప్రశాంత్ , లక్ష్మణ్ , తిరుపతయ్య , ధరణి తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్.. వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిల్లా ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి పురస్కరించుకొని సాయిబాబా దేవాలయం ఆవరణలో పులిహోర మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పెద్ది నాగరాజ గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రాముని తిరుమలేశ్ గుప్తా కార్యనిర్వాన కార్యదర్శి గంప కృఎష్ణ గుప్తా ఉపాధ్యక్షులు చేన్నచక్రపాణి గుప్తా ఏచూరి నాగేశ్వరరావు గుప్తా తాటి శ్రీనివాస్ గుప్త నంగునూరు అశోక్ గుప్త కార్యదర్శులు బాచేల్లి నవీన్ గుప్తా చందా సంతోష్ గుప్తార్ మిరియాల అరుణ్ గుప్తా ఉప్పల్ ఆంజనేయులు గుప్తా యేనిశెట్టి రమేష్ గుప్తా రాయి కంటి వేణుగుప్త పెద్ది శ్రీనివాస్ గుప్తా బిల్దే భగవాన్ గుప్తా ఉప్పల శ్రీనివాస్ గుప్తా దిడిగం కైలాసం గుప్తా గందే మల్లేశం గుప్తా రాజూరి జగదీష్ గుప్తా బల్లి శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# పరిగి సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ మూర్తి ఎస్.శ్రీనివాస్ రెడ్డి



పరిగి,మేజర్ న్యూస్( మే 18): పరిగి సబ్ జైలును శనివారం వికారాబాద్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఖైదీలతో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైల్లో ఖైదీల రోజువారీ దినచర్య మరియు వసతుల గురించి జైలు సూపరింటెండెంట్ రాజకుమార్ జిల్లా జడ్జి కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ఎస్ .శ్రీనివాస్ రెడ్డి ఖైదీలనుద్దేశించి మాట్లాడుతూ.... క్షణికావేశంలో చేసిన తప్పుల వలన మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కుడా క్షోభ పడతారని మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని



ఖైదీలతో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి.

కుటుంబం పైన భాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇవ్వడం మరియు బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేష్ జైలు సిబ్బంది విశ్వనాథరావు, పరమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూరులో వివిధ ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

## ● నేతలతో కలిసి పాల్గొననున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు,మేజర్‌న్యూస్ (మే 18): తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నేడు తాండూరు ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో జరుగనున్న వివిధ ప్రోగ్రామ్స్ లల్లో పాల్గొననున్నారు. ముందుగా ఉదయం పూట బషీరాబాద్ మండలంలోని దామర్‌చెడ్ గ్రామంలో జరిగే బీరప్ప జాతరలో పాల్గొంటారు.ఆ తర్వాత యలాల మండలంలోని పెర్కంపల్లిలో జరిగే జాతరలో పాల్గొంటారు. మధ్యాహ్నం తాండూరు టౌన్ ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,18):ఈనెల 24 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ఇంటర్ విద్యాధికారి కిషన్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.... అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని అన్నారు.పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలని, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్షిస్తూ, మే 24 నుంచి జూన్ 3 వరకు జరుగుతాయని, ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో 50,443 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 36,940 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 13,503 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు. ఇందుకోసం 89 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కేంద్రానికి చీఫ్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి.

సూపరింటెండెంట్, శాఖాధికారులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు, సిట్టింగ్ స్క్వాడ్ లు, కస్టడీయన్ టీములు ఏర్పాటు చేశామని వీరు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు.ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మొదటి సంవత్సరం ఉంటుందని, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5. 30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పరీక్షా కేంద్రాలలో నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులకు కోరారు. మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని డి యం అండ్ హెచ్ ఓ ని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు ప్రతిరోజు తాగునీటిని ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని టిఎస్ఆర్టిసిని కోరారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరెండెంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ సి పి చంద్రకుమార్, సత్యనారాయణ, విద్యుత్ శాఖ అధికారి సతీష్, పోస్టల్ అధికారి సంపత్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమంలో ఇంటర్మీడియట్ మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

## ● ప్రిన్సిపల్ గంగారామ్ నాయక్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల, కుల్కచర్ల యందు ఇంటర్ మొదటి సంవత్సరమునకు గాను ఎంపీసీ, బైపిసి గ్రూపులకు మిగిలిన సీట్లకు గాను 2023–24 సం. పదవ తరగతి పాసైన గిరిజన విద్యార్థులు అడ్మిషన్లు కోరు బాలురు విద్యార్థులు ఈనెల 23న స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ యన్. గంగారామ్ నాయక్, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, మానస హిల్స్, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా నందు ఉదయం 10.30లకు గిరిజన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తోపాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9490957319, 9441367764, 7989300402 ఈ నెంబర్ లను సంప్రదించాలన్నారు.

# ఆటో దొంగ అరెస్టు



నిందితుడు సాయికుమార్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 18) : ఇంటి ముందు పార్క్ చేసిన ఆటోను అపహరించిన ఓ దొంగను అరెస్టు చేసి ఆటోను స్వాధీనం చేసుకున్న ఘటన పోచారం ఐటీ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటీ కారిడార్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం ఘనపూర్ పంచాయతీ ఇంద్రనగర్‌లో నివాసముంటున్న గుండ భద్రయ్య ఈ నెల 22న తన ఆటో(టీఎస్ 13 యుఏ 9812) ను హ్యాండిల్ లాకింగ్‌తో ఇంటి ముందు పార్క్ చేసి పడుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిందితుడు అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన నలుగురోల్లు సాయికుమార్ డూప్లికేట్‌కితో ఆటోను హ్యాండిల్ అన్ లాక్ చేసి దొంగిలించాడు. అక్కడి నుండి హైదరాబాద్ చేరుకొని ఆటోను విక్రయించేదుకు ప్రయత్నించగా ఒర్జినల్ వాహన పత్రాలు లేకపోవడం వల్ల కొనుగోలు చేయడానికి ఎవరు ముందుకు రాలేదు. దీంతో ఈ రోజు ఉదయం 10 గంటలకు నగరం నుండి యాదగిరిగుట్ట వైపు ఆటోను అమ్మేందుకు వెళుతుండగా యంనంపేట్ ఎక్స్ రోడ్డు వద్ద చోరీ చేసిన ఆటోను స్వాధీనం చేసుకుని నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ మురళీధర్



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18):కుల్కచర్ల మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ మురళీధర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధాన్యం నిల్వలు, కొనుగోలుతో పాటు వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. రైతుల వద్ద నుంచి కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో రైతులు వడదెబ్బ బారిన పడకుండా తగిన వసతులు కల్పించాలన్నారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలన్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, సీసీ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

## కొడంగల్ తహసీల్దార్ బీ.విజయకుమార్



ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయకుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 18): వరి ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయకుమార్ అన్నారు. శనివారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం దగ్గర రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అకాల వర్షాల కారణంగా తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేసి రైసుమిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కేంద్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీయం వెంకన్న, మహిళా సంఘం సభ్యులు, బుక్ కీపర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో నుండి వెళ్లిన యువతి అదృశ్యం



శివాని ఫైల్ ఫోటో.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 18): ఇంట్లో నుండి వెళ్లిన యువతి అదృశ్య మైన సంఘటన కుల్కచర్ల మండలం పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చౌడపూర్ మండల కేంద్రానికి చెందిన బండి శివాని (18) ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం సాయంత్రం 6:30 ప్రాంతంలో మీసేవ కేంద్రానికి వెళ్లి వస్తానని అక్క అయినా నిఖితతో చెప్పి వెళ్ళింది.

ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించకపోవడం తో చౌడపూర్ గ్రామానికి చెందిన గూడెపు శ్రీశైలం పై అనుమానం ఉందని శనివారం శివాని తండ్రి బండి శ్రీనివాస్ కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం19, మే 2024

# లోక్‌సభ స్ఫూర్తితో ఎమ్మెల్సీ స్థానంపై బీజేపీ గురి

- పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.
- నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు, కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నికపై బీజేపీ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. విజయమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. మండలిలో తమ బలం పెంచుకునేందుకు ఈ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భావిస్తోంది. పట్టభద్రులను తమ వైపునకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. మండలిలో పట్టభద్రుల గళం వినిపించేందుకు బీజేపీని గెలిపించాలని కమలదళం ఓట్లు అభ్యర్థిస్తోంది. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో మధిర నియోజకవర్గం కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ దేవకి వాసుదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 తారీఖున జరిగేవరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి పోటీ చేసిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి మండలకి పంపించాలని కోరారు. కమలదండు ప్రేమేందర్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే ఒకే సిద్ధాంతానికి కట్టుబడి పని చేయడం, వివాద రహితుడిగా, ఈ మూడు ఉమ్మడి జిల్లాలకు సుపరిచితుడు కావడం, గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూడటం తదితర అంశాలు ఈసారి కలిసొస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, మేధావులు, నిరుద్యోగ యువత బిజెపికి ఓటు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని మండలికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు రెండు ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రజల అభివృద్ధికి ఎలాంటి సంక్షేమం చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం కాంగ్రెస్ 200 రోజులు గడిచిన ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమి నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. మండలి పట్టభద్రుల సమస్యల గురించి గొంతు ఎత్తి ప్రశ్నించాలంటే బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు పెరుమాళ్ళపల్లి విజయరాజు పాపట్ల రమేష్, చిలువేరు సాంబశివరావు, రావిశెట్టి నాగేశ్వరావు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## విదేశాల్లో చదివే విద్యార్థిని, విధ్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** 2024–25 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఎన్. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పి.హెచ్.డి. పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకుని, ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో కోరారు.

## విత్తనాలు ఎరువులు పురుగు మందులు నాణ్యమైనవి అందించాలి.. సిఐ తిరుపతిరెడ్డి





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మే18)వ్యవసాయ దారులు ఏరువాక సాగుతున్న తరుణంలో వర్షాలు ముందుగానే రావటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దుక్కులు దున్నుకొని విత్తనాల కోసం ఎదురుచూస్తున్న రైతులు. ఈ సమయంలోనే మేలైన విత్తనాలు రైతులు ఎన్నుకోవాలని సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి రైతులకు సూచించారు. విత్తనాలమే షాపులలో రైతులు తీసుకున్న విత్తనాలకు సరైన రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు,అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్కే అగ్రి ప్రొడక్ట్స్ విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయం ఆధారంగా ఈ ప్రాంత ప్రజల జీవనం సాగిస్తారని నాణ్యమైన సరుకులు అందించి వారి శ్రమకు సరైన ప్రతిఫలం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి, షాప్ యజమానులు కృష్ణ, రాజు,నాయకులు దేవులా నాయక్,లాలు నాయక్, భగవాన్ లాల్, కృష్ణ,శోభన్ బాబు,బాలు నాయక్, బాబులాల్,శివ నాయక్ ,రైతులు నాగేశ్వరావు మంగీలాల్, రవి,రాంసింగ్, పర్షా,బిచ్చ, మంగ్యా, పతియ్య,బాన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పునః ప్రారంభం లోగా పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్



**ఖమ్మం, సూర్య బ్యూరో మే 18:** అమ్మ ఆదర్శ పాఠశాలల లలోక్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పునః ప్రారంభం లోగా పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ. 2138.623 లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికి గాను రూ. 518.5 లక్షలు అడ్వాన్స్ గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా, 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి, పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పాఠాశాలలు పునః ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజావారి పనుల పురోగతిపై పర్యవేక్షన చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జడ్ సిఇఓ పి వినోద్, పి.ఆర్, ఎస్. ఇ. చంద్రమౌళిశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పి.ఆర్. ఇ.ఇ. లు వెంకట రెడ్డి, కెవికె. శ్రీనివాస్, ఇ. ఇ. టిడబ్ల్యు ఐడిసి నాగశేషు, మండల విద్యా శాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు బండికి పెరుగుతున్న మద్దతు

- 5వ రోజుకు చేరిన నిరసన
- మద్దతు తెలిపిన అఖిలపక్షం నాయకులు
- ఇల్లందు లారీ యూనియన్ సంఘీభావం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

బతుకు బండిని రోడ్డు ఎక్కించాలంటూ లారీ ,టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న నిరసన కార్యక్రమం శనివారం ఐదో రోజుకు చేరుకుంది. ఇల్లందు లారీ అసోసియేషన్ నాయకులు సంఘీభావం తెలపగా, అఖిలపక్షం నాయకుల నుంచి మద్దతు లభించింది. ఆర్ సి హెచ్ పి ని నిలిపివేసి రోడ్డు మార్గం ద్వారా బొగ్గును తరలించాలని, స్థానిక లారీలకు 40 శాతం బొగ్గును ఇవ్వాలని యూనియన్ వారు కోరుతుండగా. సింగరేణి యాజమాన్యం మాత్రం నిలిపివేయడం కుదరదని ఖరాకండిగా చెప్పడంతో, యాజమాన్యంతో పలు దఫాలుగా జరిగిన చర్చలు సైతం విఫలమయ్యాయి. తగ్గేది లేదంటూ లారీల యజమానులు, సింగరేణి యాజమాన్యం భీష్మించుకు కూర్చోవడంతో సమస్య కొలిక్కి రావడం లేదు.



సింగరేణి వలన భూములు కోల్పోయిన కూడా అధైర్య పడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఉద్దేశంతో అప్పులు చేసి లారీలు కొనుగోలు చేశామని, భూములు తీసుకున్న రోజు ఉన్న మాటలు నేడు సింగరేణి యాజమాన్యం విస్మరించడం బాధాకరమని, భూ నిర్వాసితులుగా తమకు సింగరేణి యాజమాన్యం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరసన కార్యక్రమం ఆగదని యజమానుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి రమేష్ రెడ్డి,పీ.ఎల్ ప్రసాద్, కోటిరెడ్డి,షేక్ కీజర్, నజీర్ బాబు, షేక్ లియాఖత్,ఐ.శ్రీనివాసరావు,మునీర్,కోట మోహన్ రావు, సూరిబాబు,వేముల విశ్వనాథం, మౌలాళి,దాసు,మిరియం మధు,మస్తాన్, అన్వర్, రెహమాన్ , చెరుకుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థులకు యూనివర్సిటీ ఆఫ్ గ్వెల్ఫ్ స్కాలర్‌షిప్‌లు

## - భారత్‌లో ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు



హైదరాబాద్, 15 మే 2024: కెనడాలోని అత్యుత్తమ యూనివర్సిటీలలో ఒకటైన అంటారియోలోని గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం భారతీయ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేస్తుంది. కెనడా బయట నుంచి ప్రవేశం పొందే అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 'కెనడా ప్రెసిడెంట్ స్కాలర్షిప్' కింద రెండు వేల డాలర్లు అందజేయనున్నారు. భారతదేశానికి చెందిన విద్యార్థులు ఐదు కీలక కోర్సులపై ఆసక్తి కనబరుస్తూ ఉంటారు. ఈ సందర్భంగా గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం అధ్యక్షురాలు, వైస్ ఛాన్సలర్ డాక్టర్ షార్లెట్ యేట్స్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ఈనెల 17 నుంచి 26వ తేదీవరకు భారతదేశంలో ఉంటారన్నారు. అర్హత కలిగిన అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్పాట్ అడ్మిషన్ అందించనున్నామని తెలిపారు. మరింత సమాచారం కోసం .లో సంప్రదించాలన్నారు. విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ విద్యార్థులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది విద్యార్థులు వస్తారని భావిస్తున్నామని తెలిపారు. ఈ స్కాలర్షిప్తో పాటు 5,500 నుంచి 9,500 డాలర్ల మధ్య విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ ఎంట్రన్స్ స్కాలర్షిప్ అందించనున్నామని పేర్కొన్నారు. ఇది అత్యుత్తమ అకడమిక్ విజయానికి గుర్తింపుగా మొదటిసారి పోస్ట్ సెకండరీ అధ్యయనాలలో ప్రవేశించే అంతర్జాతీయ విద్యార్థులకు ఇవ్వబడుతుందన్నారు. కెనడా ప్రెసిడెంట్ స్కాలర్షిప్ అందించడంతో పాటు అంతర్జాతీయ అండర్ గ్రాడ్యుయేట్, అంతర్జాతీయ మాస్టర్స్ విద్యార్థులకు అన్ని రకాలుగా సపోర్ట్ ఉంటుందన్నారు. అంతర్జాతీయ పీహెచ్డీ విద్యార్థుల మొదటి సంవత్సరం అధ్యయనం కోసం రెసిడెన్సీ హామీ ఇస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్కు మించి మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విద్యార్థుల గ్రాడ్యుయేట్ అయ్యే వరకు సమర్థవంతమైన సపోర్ట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం గ్వెల్ఫ్ నగరంలో ఉందన్నారు. ఇది కెనడాలోని మొదటి మూడు సురక్షితమైన నగరాలలో ఒకటన్నారు. టొరంటో నుంచి గంట దూరం మాత్రమేనన్నారు. ఈ విశ్వవిద్యాలయం ప్రపంచంలో ఉన్న ఏడు ఖండాలలో ఆరింటిలోని 140 దేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారని తెలిపారు. గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం కెనడా - ఇండియా నెట్వర్క్ను ప్రోత్సహిస్తుందన్నారు. కెనడా ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న గ్లోబల్ థాట్ లీడర్ ఇన్ రెసిడెన్స్ ప్రోగ్రామ్, రచయిత, మాజీ దౌత్యవేత్త వికాస్ స్వరూప్ను గత సంవత్సరం క్యాంపస్కు తీసుకువచ్చిందని తెలిపారు. కెనడాలోని భారత హైకమీషనర్ హిస్ ఎక్సలెన్సీ సంజయ్ కుమార్, ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్తో సహ ఈ విశ్వవిద్యాలయం గత సంవత్సరం ఇతర భారతీయ ప్రముఖులకు కూడా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. కెనడా ఇండియా రీసెర్చ్ సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ ఎంగేజ్మెంట్ (సీఐఆర్సీఎల్ఈ)కి, భారతదేశంలో విద్యనభ్యసిస్తున్న భారతీయ సహచరులతో సహకరిస్తున్న అనేక మంది పరిశోధకులకు నిలయంగా భారతదేశంతో గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం పరిశోధన సంబంధాలను కలిగి ఉందన్నారు. యూనివర్శిటీ ఆఫ్ గ్వెల్ఫ్లో వెటర్నరీ మెడిసిన్లో ప్రొఫెసర్ అయిన డాక్టర్ పవ్నీష్ మదన్ ప్రస్తుతం ద్వైపాక్షిక పరిశోధన సంబంధాలను ప్రోత్సహించడానికి శాస్త్రి ఇండో-కెనడియన్ ఇన్స్టిట్యూట్కు అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. తదుపరి తరం ప్రపంచ ఆలోచనా నాయకులకు శిక్షణ ఇవ్వడానికి అవసరమైన ఆలోచనలు, జ్ఞానం మార్పిడికి భారతీయ సంస్థలతో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు.

**గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం గురించి...** గ్వెల్ఫ్ విశ్వవిద్యాలయం కెనడా అగ్ర సమగ్ర, పరిశోధన ఇంటెన్సివ్ విశ్వవిద్యాలయాలలో ఒకటి. ఇది 1964లో స్థాపించబడింది. ఈ విశ్వవిద్యాలయం 150 సంవత్సరాల నాటి ఆవిష్కరణలు, శ్రేష్ఠతతో ఖ్యాతిని పొందింది. భౌతిక, జీవిత శాస్త్రాలు, కళలు, మానవీయ శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, వ్యాపారం, వ్యవసాయం, పశువైద్య శాస్త్రాలు ఇలా అనేక విభాగాలలో అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ అధ్యయనాలతో సహ 100 పైగా మేజర్లను అందిస్తుంది. అనుభవజ్ఞులు, అవార్డు గెలుచుకున్న అధ్యాపకులు, ప్రత్యేక రంగాలలో ఏకాగ్రతతో కూడిన అధ్యయనంతో విస్తృత-ఆధారిత అభ్యాసంలో బలమైన పునాదిని అందించడానికి కట్టుబడి ఉన్నారు. అర్బన్ హబ్లు, గ్రామీణ కమ్యూనిటీలలో విస్తరించి ఉన్న యూ ఆఫ్ జీ మూడు విభిన్న క్యాంపస్లలో దాదావు 30,000 మంది విద్యార్థులు చదువుతున్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై లక్ష మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

## - ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యం - స్వేచ్ఛ వ్యవస్థాపకుడు కిరణ్ చంద్ర

హైదరాబాద్, 18 మే 2024: ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఇంటర్న్షిప్ కల్పిస్తున్నట్లు స్వేచ్ఛ వ్యవస్థాపకుడు వై కిరణ్ చంద్ర తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్, గచ్చిబౌలి లోని స్వేచ్ఛ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఐఐఐటీ హైదరాబాద్, ఓజోన్టెల్ కమ్యూనికేషన్స్, మెటా సహకారంతో చేపట్టామన్నారు. స్వేచ్ఛ అనేది ఉచిత సాఫ్ట్‌వేర్, ఉచిత నాలెడ్జ్ ను అందించే లాభాపేక్ష లేని సంస్థ అన్నారు.ఈ వేసవిలో విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (), సమ్మర్ ఆఫ్ ఏఐపై ఇంటర్న్షిప్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలుగు భాషా కేంద్రీకృఎత లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్(ఎల్ఎల్ఎం) అభివృఎద్ధికి స్వేచ్ఛకు సహాయం చేస్తూనే.. ఏఐ నైపుణ్యాలతో సన్నద్ధం చేయనున్నామన్నారు. అనగానే అందరికీ చాట్ జీపీటీ గుర్తుకువస్తుంది. తెలుగులో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయా అన్న సందేహం సహజం! ఇంగ్లీషు భాష మినహాయించి ఇతర భాషలలో ఈ టెక్నాలజీ అందుబాటుకి సంబందించి పరిమితులున్నాయి. భారతీయ భాషల విషయానికి వస్తే మరీ అంతంత మాత్రమే. మన భారతీయ భాషలలో సొల్యూషన్లు అందుబాటులోకి తీసుకురావాలనే ఆకాంక్షతో బయలుదేరిన స్వేచ్ఛ, స్వేఛ్ఛా చందమామ కథలు, సాధారణ పౌరులు సైతం యంత్రాలని తమ గొంతుకతో యంత్రాలతో సంభాషించేటువంటి పరిష్కారాలను ఇప్పటికే చూపింది. మరొక అడుగుగా ఒక పరిపూర్ణమైన తెలుగు భాషలో ఒక అంటే చాట్ జీపీటీ వంటి పరిష్కారాన్ని తయారు చేసే ప్రక్రియను ప్రారంభించింది. దీని సాధనకై ఒక లక్ష (శత సహస్ర యాగం) మంది ఇంజనీరింగ్, సాంకేతిక/ఇతర విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నది.ఇంగ్లీషు భాష ఒక రెసోర్స్ రిచ్ భాష అని, ఇతర భాషలలో ఈ తరహా సాఫ్ట్వేర్లను తయారు చేయటానికి సరిపడ డేటా ఉండదని



పాశ్చాత్య దేశాలలోని కంపెనీల మేధావులు వాదిస్తున్నారు! మూడువేల అయిదు వందల యేళ్ళ చరిత్ర కలిగిన తెలుగు భాషా, సంస్కృఎతి మన జానపదాలలో, కథలలో, పాటలలో, నుడికారాలు, మాండలీకాలలో, కళా రూపాలలో, ఉత్పత్తి క్రమంలో పాడే పాటలు తదితర రూపాలలో నిక్షిప్తమైఉంది. లక్ష మంది విద్యార్థులతో ఇంటర్న్షిప్ ప్రోగ్రాంకి స్వేచ్ఛ, , , సంయుక్తంగా () సహకారంతో శ్రీకారం చుట్టాయి. ఈ ఇంటర్న్షిప్ తొలి బ్యాచ్ పదివేల మందితో ప్రారంభమయ్యింది. భాషా సుసంపన్నమైన మన తెలుగు సంపదను ఈ ఇంటర్న్షిప్‌లో ఒక్కో విద్యార్థి కనీసం యాభై మందిని కలిసి తమ ప్రాంతాలలో, వివిధ మాండలీకాలలో ఉన్న ఈ సంపదను డాక్యుమెంట్ చేసి, అలా రూపొందించన డేటా సెట్ల మీద ట్రెనింగును పొందనున్నారు. ఇది ప్రపంచంలోనే వినూత్నమైన ఒక విశిష్ట ప్రయోగం! ఈ ఇంటర్న్షిప్‌లో పాల్గొనే విద్యార్థులకు లో నిష్ణాతులైన వారు తర్ఫీదునిస్తారు, నెలరోజుల పాటు ఇంటర్న్షిప్‌ను పూర్తి చేశిన వారికి సర్టిఫికెట్‌లను ఇవ్వనున్నారు.

# బిఎన్‌విపై ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందినటువంటి రామయ్య అనే వ్యక్తి ప్రమాద శాతం తన అర్ధ బాడి చర్మం కాలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న బి ఎన్ వి వై ట్రస్ట్ నిర్వాకులు ట్రస్ట్ ద్వారా వారికి ఆర్థిక సహాయంను శనివారం అందజేశారు. బి ఎన్ వి వై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్ 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అంతేకాకుండా వారి యొక్క కుటుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. అలాగే అతను త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# హెచ్‌ఎస్బీలో గ్యారెంటీడ్ ఇంటర్న్‌షిప్, మెంటర్‌షిప్‌లతో ఎంబీఏ ప్రోగ్రామ్




హైద్రాబాద్, మేజర్ న్యూస్: విద్యార్థులకు సమగ్ర అభివృఎద్ధి అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో హరి శంకర్ సింఘానియా స్కూల్ ఆఫ్ బిజినెస్ (హెచ్ఎస్బీ) ప్రొడక్ట్ మేనేజ్మెంట్లో స్పెషలైజేషన్తో రెండేళ్ళ ఎంబీఏ ప్రోగ్రామ్ను అందిస్తుంది. ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్లు, స్టార్టప్ల హామీతో కూడిన ఇంటర్న్షిప్లతో పాటు కార్పొరేట్ నాయకుల మార్గదర్శకత్వం కూడా ఉంటుంది. ఇది వృఎత్తిపరంగా, వ్యక్తిగతంగా వృఎద్ధిని ప్రోత్సహిస్తుంది. 30 పైగా కంపెనీలతో భాగస్వామ్యం కలదు. విద్యార్థులు అస్సెన్చ్యూర్, ఇన్ఫో ఎడ్జ్, మేక్ మై ట్రిప్ వంటి ప్రముఖ కంపెనీల నుంచి కనీసం లక్ష నెలవారీ స్టైఫండ్తో రెండు నెలల ఇంటర్న్షిప్ ఉంటుంది. ఈ ఇంటర్న్షిప్ల ఏవైనా ఇంటర్న్షిప్ల మాత్రమే కాదు. ఇవి కేవలం హెచ్ఎస్బీ విద్యార్థులకు మాత్రమే. అదనంగా.. విద్యార్థులు స్టార్టప్లతో నాలుగు నెలలు లైవ్ ప్రాజెక్టులో నిమగ్నం అవుతారు. అమూల్యమైన, ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. ఇంటర్న్షిప్లు, మెంటర్షిప్ల ఈ ప్రత్యేక సమ్మేళనం ఉత్పత్తి నిర్వహణ, అంతకు మించి విజయవంతమైన కెరీర్లకు అవసరమైన నైపుణ్యాలను కలిగి ఉంటుంది.హెచ్ఎస్బీ ప్రోగ్రామ్ ద్వారా అందించే ఇంటర్న్షిప్లు, లైవ్ ప్రాజెక్టు వివిధ పరిశ్రమలలో విభిన్నమైన ఉత్పత్తి ఫేసింగ్ పాత్రలను కవర్ చేస్తాయి. ఇది గొప్ప అభ్యాస వాతావరణానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. హెచ్ఎస్బీ తన నెట్వర్క్ను విస్తరించడం, పాఠ్యాంశాలను మెరుగుపరుచుకోవడం చేస్తుందన్నారు. ఇది విజయాన్ని సాధించడమే కాకుండా ఇతరులకు స్ఫూర్తినిచ్చే దూరదృఎష్టి గల నాయకులను పెంపొందిస్తుందన్నారు. ఆవిష్కరణలకు, వ్యాపార దృఎశ్యంలో సానుకూల మార్పునకు శక్తిని ఇస్తుందన్నారు.

# 'ప్లాటినం'తో సమ్మర్ వెడ్డింగ్

## - ప్రసిద్ధి చెందిన ప్లాటినం లవ్ బ్యాండ్‌లు



హైదరాబాద్, మే 2024: 'వివాహం' అనేది జీవితం లో మరువురాని ఘట్టం. ప్రతి ఒక్కరూ వివాహాన్ని అంగరంగ వైభవంగా చేసుకుంటారు. అయితే, ఇప్పుడు సమ్మర్ సీజన్ నడుస్తుంది. ఈ సీజన్‌లో వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వివాహానికి ముందు ఎంగేజ్‌మెంట్ ఉంటుంది. ఈ ఎంగేజ్‌మె ంట్ కు ఉంగరాల్ను ఎంపిక చేస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు తమ చిరస్మరణీయమైన 'ఐ డూ' క్షణాల కోసం ప్లాటినమ్‌లో ఏర్పాటు చేసిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను చాలా కాలంగా ఇష్టపడుతున్నారు. ఎందుకంటే, తెల్లని మెటల్, మన్నికతో పాటు ఆకర్షణకు ప్రసిద్ధి చెందింది. నటులు, సంగీత సంచలనాలు నిబద్ధతకు అంతిమ చిహ్నంగా ప్లాటినమ్ ను వాడుతున్నారు. ఇది ఎంతో మంది జంటలను ఆకర్షిస్తుంది. ప్లాటినం 95 శాతం స్వచ్ఛమైనది, మన్నికైనది. ఇది దాని స్వాభావిక ప్రకాశాన్ని ఎప్పటికీ విడవదు. సుదీర్ఘ కాలం ఆ ప్రకాశం ఉంటుంది. వజ్రాలకు, రత్నాలకు అనువైన సెట్టింగ్ దీని సొంతం. కార్టియర్,హ్యారీ విన్‌స్టన్, టిఫనీ కో., ఫ్రెడ్ లైటన్ తదితర ప్రముఖ డిజైనర్లు, ఆభరణాల బ్రాండ్‌లు ప్లాటినమ్‌ను బహుముఖ ప్రజ్ఞ, విలువైన రత్నాలను సురక్షితంగా ప్రదర్శించగల సామర్థ్యం కోసం ఇష్ట పడుతున్నాయి. ప్లాటినమ్‌లో ఆభరణాలను అమర్చడం వల్ల ఉంటుంది. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమ, నిబద్ధతను సూచిస్తాయి. ఇది వ్యక్తుల అధునాతన అభిరుచులను ప్రతిబింబిస్తుంది. సెలబ్రిటీలు తరచూ సహజమైన తెల్లటి మెరుపు కోసం ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను ఎంచుకుంటారు. ఇది వజ్రాలు, రత్నాల ప్రకాశాన్ని పెంచుతుంది. ప్లాటినమ్ ఎంగేజ్‌మెంట్ రింగ్‌లలు సెలబ్రిటీ జంటలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో అమర్చిన వజ్రాలు, రత్నాలను తరచుగా ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా బిజినెస్ డైరెక్టర్ పల్లవి శర్మ మాట్లాడుతూ గ్లోబల్ ట్రెండ్ ప్రభావంతో.. ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రపంచంలో ఒక ప్రముఖ ఎంపికగా నిలిచాయన్నారు. ఎంగేజ్‌మెంట్ ఉంగరాలు 'మోడరన్ వింటేజ్' సౌందర్యంతో సంప్రదాయ శైలులను సమకాలీన డిజైన్ అంశాలతో మిళితం చేస్తుందన్నారు. 'త్రీ స్టోన్' లేదా 'ట్రినిటీ' రింగులు, ప్లాటినమ్‌లో సెట్ చేసిన విభిన్న రాతి ఆకారాలు, శాశ్వతమైన ప్రేమకు ప్రతీక అన్నారు. 'టోయ్ ఎట్ మోయి' సెలబ్రిటీలు ఇష్టపడే శైలి, ప్లాటినం మన్నికను సూచిస్తుందన్నారు. కట్‌లు, రంగులు, బెస్పోక్ డిజైన్‌లు ప్లాటినమ్‌లో ఉన్నాయన్నారు. ఇందులో నీలమణి, టూర్‌మలైన్‌లు, పచ్చలు వంటి రత్నాలు, ఓవల్స్, అస్చర్స్, కుషన్‌ల వంటి ఫ్యాన్సీ కట్‌లు, ఎనామెల్, సిరామిక్, కలర్ రోడియం యాక్సెంట్‌ల వంటి ప్రత్యేక అంశాల మిశ్రమం అన్నారు. ప్లాటినమ్‌లో సెట్ చేయబడిన ఐకానిక్ సెలబ్రిటీ ఎంగేజ్‌మెంట్ రింగ్‌లను అన్వేషించండి మరియు ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో మీ స్వంత 'ఐ డూ' క్షణం కోసం ప్రేరణ పొందండి! - ప్రియాంక చోప్రా: ప్రియాంక చోప్రా ఎంగేజ్‌మెంట్ రింగ్‌లో ప్లాటినమ్‌లో సెట్ చేసిన ఐదు క్యారెట్‌ల కుషన్-కట్ సెంటర్ డైమండ్ ఉంది - బెయోన్స్: లోరైన్ స్వార్ట్జ రూపొందించిన ఈ పచ్చ కట్ డిజైన్‌ను బియాన్స్ ఒక దశాబ్దం నుంచి ధరిస్తున్నారు. ఇది డైమండ్ 24 క్యారెట్లు, స్ప్లిట్ షాంక్ బ్యాండ్‌ను కలిగి ఉంది. అన్నీ ప్లాటినంతో సెట్ చేయబడ్డాయి. - అన్నే హాత్వే: అన్నే ఉంగరం ప్లాటినమ్‌లో అమర్చిన సన్నని వజ్రం పొదిగిన బ్యాండ్‌పై పచ్చ-కట్ సెంటర్ డైమండ్‌ను కలిగి ఉంది. ఉంగరాన్ని ఆమె భర్త (ఆయన కూడా ఆభరణాల రూపకర్త) సహ-రూపకల్పన చేశారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి



అత్తెల్లి గ్రామంలో న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కోర్టు జడ్జి డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రెడ్డి



అవగాహన సదస్సుకు హాజరైన గ్రామ ప్రజలు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మే18): చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వికారాబాద్ జిల్లా కోర్ట్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని అత్తెల్లి గ్రామంలో అంకిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సహకారంతో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.... చట్టాల గురించి అవగాహన లేకుంటే ఏమి తెలియదన్నారు. చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సూచించారు. అవగాహన ఉండటం వల్ల వారి వారి హక్కుల కోసం హక్కుల సాధన కోసం కృషి చేయవచ్చున్నారు. బడీడు పిల్లలను బడిలో ఉంచాలని, బాల్యంలో అందరూ చదువుకోవాలన్నారు. బాల్యంలో బాల్యవివాహాలు చేయడం నేరమని వివాహ వయస్సు వచ్చాక పెళ్ళిలు చేయాలని సూచించారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు లేబర్ కార్డులు తీసుకోవాలని వాటి ద్వారా వచ్చే ప్రయోజనాలు, ఇన్స్యూరెన్స్ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పొలాల వద్ద సరిహద్దుల విషయంలో జరిగే గొడవలు, అన్నదమ్ములు ఆస్తుల విషయంలో జరిగే గొడవలు సివిల్ కేసులకు సంబంధించినవి అని అట్టి విషయంలో కోర్టులను సంప్రదించాలన్నారు. నిరుపేదలు కోర్టు కేసులకు సంబంధించి డి ఎల్ ఎస్ ఏ లో న్యాయమూర్తికి దరఖాస్తు చేసుకున్నట్లయితే కోర్టు ద్వారా ఒక న్యాయవాదిని అటాచ్ చేయించి కెసును స్వీకరించడం జరుగుతుందన్నారు. చట్టాల పై అవగాహాన కలిగి ఉంటె మీకు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు అంకిత స్వచ్ఛంధ సంస్థ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఎస్సై సత్యనారాయణ, లీగల్ సెల్ న్యాయవాదులు వెంకటేష్, రాము, పంచాయతీ కార్యదర్శి క్రిష్ణ రెడ్డి, డీఎల్ ఎస్ ఏ సూపరింటెండెంట్ హమీద్, సంస్థ సలహాదారుడు టి. వెంకటయ్య, కో ఆర్డినేటర్ సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్నం, బ్రాంచ్ పోస్టు మాస్టర్ ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

● జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

● బొంపల్లిలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఎఓ గోపాల్



వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎఓ గోపాల్.

దోమ,మేజర్‌న్యూస్(మే18): వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు.శనివారం ఆయన దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన వరి కొను గోలు కేంద్రాన్ని సందర్శించారు. సందర్శనలో భాగం గా రైతుల సమస్యలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా వరి కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఐకేపి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్, ఏఈఓ సాయి తేజ, ఐకేపీ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

● జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

● గ్రూప్-1 ప్రిలిమినరీ పూర్తి బందోబస్తు మధ్య నిర్వహిస్తాం.. జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే18): గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జూన్ 9 న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి శనివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లు,జిల్లా ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, జిల్లా నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించే నేపథ్యంలో చేపట్టాల్సిన విధి విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచించారు.అనంతరం అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ .. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు 5468 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా సామర్థ్యం 13 పరీక్ష కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నా రు. వికారాబాద్ లో 7, తాండూర్ లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. టిఎస్ పిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలతో నిరంతర విద్యుత్తు, టాయిలెట్స్ , త్రాగునీరు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పూర్తి బందోబస్తు మధ్య నిర్వహిస్తాం.. జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి



కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కోటి రెడ్డి,తదితరులు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష సమయంలో పూర్తి పోలీసు బందోబస్తు మధ్య శాంతియుత వాతావరణంలో పరీక్ష నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కేంద్రాల వద్ద మహిళ కానిస్టేబుల్, హోంగార్డులను విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ లు ఉన్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు ధరకాస్తుల ఆహ్వానం

● ఐటీఐ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,18):జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ విద్యా సంస్థల్లో 2024-2025, విద్యా సంవత్సరానికి మొదటి విడత ప్రవేశానికి శనివారం ప్రభుత్వ ఐటీఐ అల్వాల్ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. శంకరయ్య ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రవేశాల కోసం ఈ నెల మే16నుంచి జూన్ 10వ, తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఐటీఐకి పదవ తరగతి, కొన్ని ట్రేడ్‌లకు 8వ తరగతి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎన్ని ఐటీఐ కాలేజీలకైనా ఎన్ని ట్రేడు కోర్సులకైనా ఒకటే అన్‌లైన్ దరఖాస్తు సరిపోతుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు ITI.TELANGANA.GOV.IN వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫో.నం. 8985415042లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

● పెదేముల్,తాండూరు,యాలాల,బొంరాస్‌పేట్ మండలాల్లో పర్యటించిన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



మంబాపూర్‌లో

పెద్దేముల్/తాండూరు రూరల్/యాలాల/బొంరాస్‌పేట్,మేజర్‌న్యూస్(మే18): రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.శనివారం ఆయన జిల్లాలోని పెద్దేముల్ మండలం మంబాపూర్, తాండూరు మండలం చెంగోల్, యాలాల మండలం బెన్నూర్, బొమ్మరాస్ పేట్ మండలం తుంకిమెట్లలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన గిట్టుబాటు ధరను చెల్లిస్తూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకూడదని ఆయన భరోసా ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని వరి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లర్లకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యాన్ని లారీలలో ఎత్తేందుకు వీలుగా కూలీల సంఖ్యను పెంచుకోవాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని సేకరించిన రైతుల వివరాలను ఆన్ లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టంలో (ఓపిఎంఎస్ ట్యాబ్) పొందుపరచాలని తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ, ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని పిపిసి ఇన్చార్జ్ లకు ఆయన సూచించారు. వర్షం పడే సూచనలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా రైతులకు సూచించాలని తెలిపారు. వరి ధాన్యంను శుభ్రపరచి , తేమ శాతాన్ని దృష్టిలో పెట్టుకొని వరి సేకరణ కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు సూచించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, డిసిఎంఎస్ మేనేజర్ ఎల్లయ్య,పెద్దేముల్ డిప్యూటి తహసీల్దార్ మహేష్,తాండూరు తహసీల్దార్ తారాసింగ్ నాయక్,తాండూరు ఆర్ఐ బాల్‌రాజ్,యాలాల డిప్యూటి తహసీల్దార్ లక్ష్మన్,డిసిఎంఎస్ సలాం,శశికళ,తదితరులు పాల్గొన్నారు.



చెంగోల్‌లో..

# గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



కీసర,మేజర్ న్యూస్ (మే,18): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగారం మున్సిపాలిటీలోని రాంపల్లి డంపింగ్ యార్డ్ సమీపంలో గల క్వారీ వద్ద రాళ్లమధ్యలో గుర్తుతెలియని వ్యక్తిమృత దేహం కనిపించిందని స్ధానికులు పోలీసులకు సమాచారం అందించారని,కీసర పోలీసులు ఘటనా స్ధలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు కలిగి, రాళ్ల మధ్య పడి మృతదేహం ఉబ్బిపోవడంతో దుర్వాసన వస్తుందని తెలిపారు. మృతుడు అక్కడ ఉన్నటువంటి బండపై నుంచి జారిపడి మృతి చెంది ఉండవచ్చని అనుమానంవ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి సంబంధించిన బంధువులు ఉంటే కీసర పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.